క్లుప్తంగా

మంద కృష్ణను కలిసిన చైర్‌పర్సన్



మందకృష్ణను సన్మానిస్తున్న చైర్‌పర్సన్ హేమలత

తుక్కుగూడ: మున్సిపాలిటీలో జరిగిన మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మంద కృష్ణ మాదిగను తుక్కుగూడ పుర చైర్‌పర్సన్ బరిగేల హేమలత బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజమౌని రాజు తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కందుకూరు: టీఎస్‌యూటీఎఫ్ జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం కందుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అంజయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని ఇలాంటి టాలెంట్ పరీక్షల ద్వారా వెలికితీయ వచ్చునని పేర్కొన్నారు. ఇలాంటి టెస్టులు నిర్వహించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు జగన్నాథ్‌శర్మ, కల్పన, ఎడ్ల కల్లేశ్, కె.రవి, జె.బుగ్గరాములు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

కందుకూరు: విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సీఐ సీతారామ్ సూచించారు. బుధవారం మండలంలోని గూడూరు గేట్ వద్ద ఉన్న ఎస్సీ గురుకులంలో ఆయన విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలతో జీవితం కోల్పోవాల్సి వస్తుందన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు తమ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పశువుల పోషణలో జాగ్రత్త



పశువులకు వైద్య పరీక్ష చేస్తున్న వైద్యులు

యాచారం: పశువులు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారులు రేఖ, శేఖర్‌లు రైతులకు సూచించారు. వాటికి సకాలంలో వైద్యం అందిస్తే పాల ఉత్పత్తి బాగా పెరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం మండల పరిధి నస్దిక్‌సింగారం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 14 మంది రైతులకు చెందిన 57 పాడి, పశువులకు వైద్య చికిత్స అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది బుచ్చిరెడ్డి, వెంకటయ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

కడ్తాల్: జిల్లా హమాలీ వర్కర్స్ ఫెడరేషన్, సీఐటీయూకి అనుబంధంగా.. హమాలీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వంపుగూడెం రమేశ్, ప్రధాన కార్యదర్శిగా జిల్లెల పెంటయ్య, కోశాధికారిగా తుప్పరి వెంకటేశ్, సహాయ కార్యదర్శులుగా కేశని వెంకటేశ్, జంగయ్య, ఉపాధ్యక్షులుగా కాసమోని కృష్ణయ్య, పార్వతి జనార్దన్, పట్నం కృష్ణయ్య, జంగయ్య, సలహాదారులుగా రమేశ్, మల్లేశ్, పెంటయ్య, శ్రీను, కృష్ణయ్యలను నియమించారు. కార్యక్రమంలో సీఐటీయూ ఏరియా కమిటీ కన్వీనర్ పెంటయ్య ఉన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే షురూ



బడంగ్‌పేట్: ఇంటింటి సర్వేలో పాల్గొన్న కమిషనర్, మేయర్

జాబితాలు సిద్ధం.. ఇంటింటికీ స్టిక్కర్లు పంపిణీ

- అధికారుల సన్నాహక సమీక్షలు
- ఎన్యుమరేటర్లు, జీపీకార్యదర్శులకు సలహాలు, సూచనలు
- నివాసాల సర్వే పరిశీలన

కందుకూరు: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు, అధికారుల పర్యవేక్షణలో బుధవారం మండల పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించారు. స్టిక్కర్‌లో యజమాని పేరు, వార్డు, ఇంటి నంబర్ తదితర వివరాలు నమోదు చేశారు. మరుసటిరోజు సిబ్బంది వచ్చి పూర్తివివరాలు సేకరించి నమోదు చేయనున్నారు. కాగా ఆయా గ్రామాల్లో ఎంపీడీఓ సరిత, ఎంపీపీ గీత ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించే పనులు చేపట్టారు.

సహకరించాలి

తుక్కుగూడ: కులగణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని చైర్‌పర్సన్ బరిగెల హేమలత కోరారు. పురపాలక కేంద్రంలో సమగ్ర సర్వేను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారులు ఇంటింటా తిరిగి ప్రజల నుంచి అనేక అంశాల పట్ల వివరాలను సేకరిస్తారన్నారు. మొదటిరోజు ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన గృహాలకు స్టికర్లు అతికించారు. కమిషనర్ వాణి, మేనేజర్ పర్వతాలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తప్పులు దొర్లకుండా..

మీర్‌పేట: ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వేను సక్రమంగా చేయాలని కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ ఎన్యుమరేటర్లకు సూచించారు. మీర్‌పేట కార్పొరేషన్ పరిధి మిథులానగర్‌లో సర్వే కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. అధికారులతో కలిసి సర్వే ఉద్దేశాన్ని కాలనీవాసులకు వివరించారు. కార్యక్రమంలో బాలాపూర్ మండల తహసీల్దార్ ఇందిరాదేవి, కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, ఏఈ శ్రీనివాసులు, మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, ఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, మెప్మా ఇన్‌చార్జి లక్ష్మయ్య, నర్సింహ, కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి

బడంగ్‌పేట్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగానే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అధికారులు, ఉపాధ్యాయులు, ఆర్పీలు, మహిళా సంఘం సభ్యులు, కార్పొరేషన్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. మేయర్ చిగురింత పారిజాత, కమిషనర్ సరస్వతి పాల్గొని సర్వేలో పాల్గొంటున్న సర్వేయర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కుటుంబ సర్వేల కోసం వస్తున్న అధికారులకు ప్రజలు, కాలనీవాసులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మేయర్ పారిజాత, కమిషనర్ సరస్వతి సర్వే సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వే పూర్తయిన ఇంటికి సర్వే చేసినట్లు స్టిక్కర్లు అంటిస్తూ ముందుకు కదిలారు. కార్యక్రమంలో స్థానికంగా ఉంటున్న ఆయా డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడలో సర్వే చేస్తున్న మున్సిపల్ సిబ్బంది



కందుకూరులో స్టిక్కర్ అతికిస్తున్న ఎంపీపీ గీత



మీర్‌పేట: మిథులానగర్‌లో..

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



లబ్ధిదారులతో ఎమ్మెల్యే సబితారెడ్డి

- రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలి
- ఎమ్మెల్యే సబితారెడ్డి డిమాండ్
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

హుడాకాంప్లెక్స్: హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని ఎమ్మెల్యే సబితారెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పిన మాటను నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. అధికారం చేపట్టి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో తెచ్చిన కేసీఆర్ కిట్‌ను అందజేయాలన్నారు. 44 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉండగా.. 22 లక్షల మందికి చేసి, అందరికీ చేసినట్లు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల స్టేటస్ ఇప్పటివరకు చెప్పలేదన్నారు. కులగణనను పారదర్శకంగా చేయించాలని ప్రభుత్వానికి సూచించారు. అనంతరం గత ప్రభుత్వ హయాంలో సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్మించిన నూతన భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాధ, తహసీల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దార్ జంగయ్య, బీఆర్‌ఎస్ నాయకులు మురుకుంట్ల అరవింద్‌శర్మ, పెండ్యాల నగేష్, లోకసాని కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఏ.సాజిద్, రాంనర్సింహగౌడ్, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, ఋషి, స్వప్నారెడ్డి పాల్గొన్నారు.

ఎర్రకుంట కబ్జాపై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కందుకూరు: మండలంలోని నేదునూరు పరిధిలో ఎర్ర కుంటను కబ్జాచేసి, చదును చేయడంతో పాటు కుంటలోకి పొలాల్లో నుంచి వచ్చే వర్షం నీటిని రాకుండా అడ్డుకట్ట వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుద్దీరపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మునగాల లింగారెడ్డి కుటుంబీకులు ఎర్ర కుంటను కబ్జా చేసి చుట్టూ ఫెన్సింగ్ వేసి తమ ఆధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. కబ్జా చేసిన కుంటతో పాటు వారి భూములను డెవలప్‌మెంట్‌కు ఇచ్చి వెంచర్ అనుమతులు తెచ్చుకొని ప్లాట్లు వేయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. మరోపక్క ఆ కుంటలోకి పైపొలాల నుంచి వర్షం నీరు రాకుండా అడ్డుకట్ట వేశారన్నారు. ఇది రైతులకు ఇబ్బందిగా మారిందని వెల్లడించారు. అధికారులు స్పందించి కుంటను కబ్జా చెర నుంచి విడిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు అంకగళ్ల కుమార్, పార్టీ గ్రామ కార్యదర్శి మిద్దె యాదయ్య, నాయకులు బుర్ర సురేష్, నాగన్న శ్రీహరి, ఆదిరాల నర్సింహ, రంగని నర్సింహ, గోపని శ్రీనివాస్, ఆదిరాల భిక్షపతి, రంగని భిక్షపతి, రంగని లక్ష్మయ్య, శివుని నర్సింహ, రంగని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ సిస్టం మాయం

విచారణ చేపట్టాలని వినతి

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం విద్యుత్ స్తంభాలు కనిపించకుండా పోయాయని, ఎలాగైనా వాటి ఆచూకి కనుగొనాలని మున్సిపల్ కమిషనర్ సరస్వతికి బుధవారం బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి ఉత్సవాల సందర్భంగా మెయిన్ రోడ్డుపై ఉన్న సెంట్రల్ లైటింగ్ సిస్టం విద్యుత్ స్తంభాలు తీసివేశారని, పండుగ పూర్తయిన వెంటనే తిరిగి ఆయా స్థానాల్లో వాటిని ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ.. ఇప్పటికి వాటి ఊసేలేదన్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం సంబంధింత కాంట్రాక్టర్ అమ్మేసుకున్నాడని ఆరోపించారు. వీటితో పాటు శివనారాయణపురం కాలనీలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్తంభాలను కూడా మాయం చేశారన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి, దోషులను గుర్తించి చర్యలు తీసుకొని సెంట్రల్ లైటింగ్ సిస్టంను తిరిగి అమర్చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేవైఎం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

తుర్కయంజాల్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ పనిచేస్తుందని కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య అన్నారు. బుధవారం ఆయన పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని 22వ వార్డు సాయి ప్రియనగర్‌లో రూ.కోటి అంచనా వ్యయంతో చేపడుతున్న మురుగునీటి ట్రంక్‌లైన్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ లైన్ నిర్మాణంతో సమస్యకు ముగింపు పలికినట్లేనని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ భిక్షపతి, నాయకులు మోహన్ నాయక్, రాగ్యా నాయక్, రాజు నాయక్, వెంకటేశ్ యాదవ్‌తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నూతన కమిటీతో ప్రమాణం చేయిస్తున్న జిల్లా నాయకులు

- ఐదు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జగన్నాథం

కందుకూరు: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జగన్నాథం, జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన డిమాండ్ చేశారు. బుధవారం కందుకూరులో టీఎస్‌యూటీఎఫ్ నాయకుడు డాక్టర్ ఎడ్ల కల్లేశ్ ఆధ్వర్యంలో ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావాల్సిన ఐదు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అంజయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. దీనికోసం యూటీఎఫ్ నాయకులు ముందుండాలన్నారు. అనంతరం కందుకూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా కె.రవి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జె.బుగ్గరాములు, ఉపాధ్యక్షులుగా అమృత, ఎల్.ఈశ్వర్, కార్యదర్శులుగా శేఖర్, సత్యనారాయణ, వెంకటాచారి, శ్రీరామ్, శ్రీలత, సద్గుణ, యాదయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎస్‌కే.నజీర్‌హుస్సేన్, వీఓటీటీ కన్వీనర్‌గా పి.చెన్నయ్య, జిల్లా మహాసభ ప్రతినిధులుగా జి.నర్సింలు, జంగయ్య, లక్ష్మణ్‌నాయక్, బక్యానాయక్, రాజిరెడ్డి, పి.విజయలక్ష్మి, జైపాల్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా జి.సత్యనారాయణ, కందుకూరు, ఆకులమైలారం, లేమూరు కాంప్లెక్స్‌ల కన్వీనర్లుగా వెంకటాచారి, జాన శ్రీను, జి.నర్సింలు, మహిళా కన్వీనర్‌గా టి.భార్గవి, క్రీడా, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా మల్లీశ్వరీ, బీసీ, ఎస్సీ గురుకులాల ఇన్‌చార్జిలుగా కరీం, బాలకృష్ణ, శ్రీలత, హేమలతలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఆమనగల్లు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 8న పట్టణంలోని ఓ గార్డెన్‌లో చేపట్టనున్నామని పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రాములు, జిల్లా నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదానం శిబిరం పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. సీఎం పుట్టిన రోజును పురస్కరించుకుని రక్తదానం శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, నాయకులు ఖలీల్, ఖాదర్, వస్పుల శ్రీశైలం, కృష్ణనాయక్, అలీం, రాజశేఖర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, మల్లయ్య, మహేశ్, నాజర్, హరిలాల్, చంద్రు, రహీం, రఘు, గౌస్, శివ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోనో కార్పస్ చెట్లను తొలగించండి

తహసీల్దార్ ముంతాజ్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. జాతీయ రహదారి డివైడర్‌తో పాటు, అన్మాస్‌పల్లి, తలకొండపల్లి రహదారికి ఇరువైపులా, గ్రామాల్లోని పల్లెప్రకృతి వనాల్లో నాటిన కోనో కార్పస్ మొక్కలను తొలగించాలన్నారు. ఆ చెట్ల వలన పర్యావరణ కాలుష్యంతో పాటు.. ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారని పేర్కొన్నారు. బుధవారం స్థానిక నాయకులతో కలిసి తహసీల్దార్ ముంతాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోనో కార్పస్ చెట్ల అనేక దుష్ప్రభావాలకు దారితీస్తుందని శాస్త్రవేత్తలు, వృక్ష పర్యావరణ నిపుణులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పర్యావరణానికి విఘాతం కలుగుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారన్నారు. ఆ చెట్ల కాయల నుంచి వెలువడే పుప్పొడి ద్వారా ఆస్తమా, అలర్జీ, శ్వాసకోస వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పరిశోధనల్లో తేలిందన్నారు. విషయం తెలిసిన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, వెంటనే ఆ చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. వాటి స్థానంలో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడే మొక్కలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్‌నాయక్, లక్పతినాయక్, యాదయ్య, రాజేందర్‌గౌడ్, పురుషోత్తం ఉన్నారు.

పచ్చదనంపై గొడ్డలి వేటు



రోడ్డు పక్కన కలప

మంచాల: మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని ఓ వైపు ప్రభుత్వం ఏటా రూ.కోట్లు ఖర్చు పెడుతుండగా.. మరోవైపు అభివృద్ధి పేరిట కొందరు ఏపుగా పెరిగిన చెట్లను మొదళ్లకు నరికి వేస్తున్నారు. మంచాల మండలంలో రహదారుల నిర్మాణం, విద్యుత్ తీగలకు చెట్లు, కొమ్మలు అడ్డుగా ఉన్నాయంటూ సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్లు వృక్షాలను నేల కూలుస్తున్నారు. ఇదే అదునుగా కొందరు కలపను విక్రయించి, సొమ్ముచేసుకుంటున్నట్లు సమాచారం. చెట్లను కూలదోయడమే కాకుండా.. వాటి స్థానంలో మరలా మొక్కలు నాటాలని ప్రజలు కోరుతున్నారు.

కులగణన దేశానికే ఆదర్శం

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: అసమానతలు, వివక్ష, పేదరికాన్ని రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం మండల పరిధి మైసిగండిలో అధికారులతో కలిసి, ఇంటింటికీ స్టిక్కర్ అతికించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ నిర్ణయం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కులగణన ఎవరూ చేపట్టలేదని, రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం సర్వేకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రస్తుత సర్వేతో ఎస్సీ,ఎస్టీ,బీసీలతో పాటు, ఓసీలోని పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జంగయ్య, నాయకులు జవహర్‌లాల్, హీరాసింగ్, స్టాలిన్ కిషన్, తులసీరాం, శంకర్, తులసీరాం, చిన్న, భీమా, గోపి, రమేశ్ పాల్గొన్నారు.



స్టిక్కర్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్